www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

మంగళవారం 24, డిసెంబర్ 2024 పేజీలు: 04





# జల్‌పల్లి పంచాయతీ విలీనంపై భగ్గుమన్న గ్రామస్తులు

- వనపర్తి, ఘనపురం దాహదారిపై ధర్నా, రాస్తారోకో
- ప్రయాణికుల అవస్థలు
- విలీన ప్రక్రియ ఆపే వరకు ఆందోళనలు చేస్తామని గ్రామస్తుల హెచ్చరిక
- విలీన ప్రక్రియ జరగకుండా న్యాయం చేస్తానని చిన్నారెడ్డి హామీ

పెద్దమందడి, నేటి ఫోకస్ న్యూస్:

పెద్దమందడి మండలంలోని బలిజపల్లి గ్రామాన్ని జంగమయ్యపల్లి గ్రామపంచాయతీలో విలీనం చేస్తున్నారనే వదంతులతో బలిజపల్లి గ్రామస్తులు భగ్గుమన్నారు. గ్రామస్తులంతా ఒక్కటై వనపర్తి, ఖిల్లా గణపురం వెళ్లే దారిపై ధర్నా, రాస్తారోకో చేయడంతో సుమారు మూడు గంటల పాటు ప్రయాణికులకు ఇబ్బందులు తప్పలేదు. శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా పెద్దమందడి ఎస్ఐ యుగంధర్ రెడ్డి, ఖిల్లా గణపురం ఎస్సైలు సంయుక్తంగా సంఘటన స్థలానికి చేరుకొని తమ బలగాలతో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా బలిజపల్లి తాజా మాజీ సర్పంచ్ డాక్టర్ జయంతి ధర్నా, రాస్తారోకో లో పాల్గొని గ్రామస్తుల తరఫున మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా వేర్వేరు జంగమయ్య పల్లి గ్రామపంచాయతీలో ఉన్న బలిజపల్లి గ్రామాన్ని 2017లో విలీనం చేయించి రెండు గ్రామాలను వేర్వేరుగా ఎంతో అభివృద్ధి చేసుకున్నామని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామానికి చెందిన ఓ మాజీ ప్రజా ప్రతినిధి తన రాజకీయ మిగతా 2లో..



# గ్రాండ్ క్రిస్మస్ సెలబ్రేషన్స్‌లో పాల్గొన్న ఎంపీ బలరాం నాయక్, మంత్రి సీతక్క

ములుగు, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి సైదులు)-డిసెంబర్23:

ములుగు జిల్లా కేంద్రంలోని లీలా గార్డెన్స్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రాండ్ క్రిస్మస్ వేడుకల్లో రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ మంత్రి వర్యులు శ్రీమతి సీతక్కతో కలిసి మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు శ్రీ పోరిక బలరాం నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ.. మానవాళి ఏసు క్రీస్తు బోధనలను పాటించి ప్రశాంత జీవనం సాగించాలని అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద పండుగ క్రిస్మస్ అని ప్రపంచ వ్యాప్తంగా క్రిస్మస్ సంబరాలు లక్షల కోట్ల మంది కుల మతాలకు అతీతంగా పండుగ సంబరాలు జరుపుకుంటున్నారని మిగతా 2లో..

# జూపల్లివి ఉత్తర ప్రగల్భాలు



- పార్టీలు మారినంత మాత్రాన చేసిన అభివృద్ధి నిజం కాకుండా పోతుందా..?
- యాసంగికి నీళ్లు లేవు అనడం ప్రభుత్వ అసమర్థతనే
- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

వివరాలు 02లో..



నేటి ఫోకస్ న్యూస్

మంగళవారం 24, డిసెంబర్ 2024




## బలిజపల్లి గ్రామపంచాయతీ విలీనంపై

# భగ్గుమన్న గ్రామస్తులు





(మొదటిపేజీ తరువాయి..)

స్వలాభం కోసం రెండు గ్రామాలను ఒకటి చేసి మండలం ఏర్పాటు చేయిస్తానంటూ లోలోపల తన స్వార్ధ బుద్ధిని ప్రదర్శిస్తూ బలిజపల్లి గ్రామాన్ని విలీనం చేసే కుట్రలో భాగస్వామి అయ్యారని ఆరోపించారు. బలిజపల్లి గ్రామాన్ని విలీనం చేస్తే గ్రామస్తులు ఊరుకోరని హెచ్చరించారు. ఒక పర్యాయం రెండు గ్రామపంచాయతీలుగా ఏర్పడి అభివృద్ధి చేసుకున్న గ్రామపంచాయతీలను తిరిగి జంగమయ్యపల్లి గ్రామపంచాయతీలో ఒకటిగా చేసి రెండు గ్రామాల మధ్యన ఘర్షణ వాతావరణం ఏర్పరచడం సరికాదన్నారు. బలిజపల్లి గ్రామపంచాయతీని యధావిధిగా కొనసాగించాలంటూ రోడ్డుపై ధర్నా, రాస్తారోకో చేయడంతో ట్రాఫిక్ జామ్ ఏర్పడి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతుండడంతో వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, పెద్దమందడి తహసిల్దార్ సరస్వతి లు సంఘటనా స్థలానికి చేరుకుని చర్చలు జరిపారు. అలాగే గ్రామానికి చెందిన మరికొందరు ప్రముఖ నాయకులు రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి. చిన్నారెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా తాను ముఖ్యమంత్రితో చర్చించి బలిజపల్లి గ్రామాన్ని విలీనం కాకుండా తగిన చర్యలు చేపడతానని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు శాంతించారు. అదే సమయంలో ఆర్డిఓ సుబ్రహ్మణ్యం కూడా జిల్లా కలెక్టర్ తో చర్చించి గ్రామస్తుల అభీష్టం మేరకు తగిన న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు శాంతించి ధర్నా, రాస్తారోకో విరమించారు. కార్యక్రమంలో గిరిజాదేవి, శశివర్ధన్ రెడ్డి, సత్యశీలారెడ్డి, సంజీవరెడ్డి, నాగరాజు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అమిత్ షాను మంత్రి పదవి నుండి

# బర్తరఫ్ చేయాలి

- అచ్చంపేటలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు
- ముఖ్యఅతిథిగా ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే వంశీకృష్ణ



**అచ్చంపేట, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి)/ఆర్.భరత్-డిసెంబర్ 23:** భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను పార్లమెంట్ నిండు సభలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా అంబేద్కర్ ను అవమానించడం ముమ్మాటికి ఈ దేశంలో ఉన్న 150 కోట్ల మంది ప్రాథమిక హక్కుల పై దాడి జరిగినట్టుగానే భావించాల్సి ఉంటుందని నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి అన్నారు. అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా ఏఐసీసీ అగ్రనేతలు సోనియా, ఖర్గే, రాహుల్ గాంధీ, టీపీసీసీ ఆదేశాలతో అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సోమవారం అచ్చంపేట పట్టణంలో మహా నిరసన ర్యాలీ కార్యక్రమానికి ఎంపీ డాక్టర్ మల్లు రవి ముఖ్యఅతిథిగా హాజరై ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి అంబేద్కర్ చౌరస్తా వద్దకు అంబేద్కర్ చిత్రపటాలను చేబూని ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ మల్లు రవి ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణులు మాట్లాడుతూ.. అమిత్ షాను బర్తరఫ్ చేసేంతవరకు నిరసన కార్యక్రమాలను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ దేశంలో ప్రజాస్వామ్య పరిపాలన విధానం అమలులో ఉందంటే అది మనందరికీ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా పెట్టిన బిక్షనేనని ప్రధానంగా ఈ దేశంలో ఉన్న మహిళలకు ఓటు హక్కుతో పాటు అన్ని ప్రాథమిక హక్కులు ఉన్నాయంటే రాజ్యాంగమే కారణమని, బీజేపీ ప్రభుత్వం ఒక కుట్ర పూరితంగానే రాజ్యాంగంపై దాడి చేస్తుందని విమర్శించారు. హోంమంత్రి వ్యాఖ్యలకు నిరసనగా పార్లమెంట్ లోపల బయట ఆందోళన కార్యక్రమాలు ఎంపీలందరూ చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాలకులు పాటుపడాల్సింది పోయి బీజేపీ ప్రభుత్వం ఈ దేశంలో మనుస్మృతిని నిచ్చెనమెట్ల వ్యవస్థను తీసుకువచ్చి రాజ్యాంగాన్ని రచించిన వ్యక్తితో పాటు భారత రాజ్యాంగాన్ని అవును పరచడమే లక్ష్యంగా కేంద్ర బీజేపీ ప్రభుత్వం నాయకులు నీచ ప్రజాస్వామ్య విధానానికి శ్రీకారం చుడుతున్నారని విమర్శించారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో ఎక్కడ బిజెపి క్యాడర్ను ఆదరించకుండా.. రాజ్యాంగం కల్పించిన హక్కు ద్వారా ప్రజలే తగిన బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ శాఖ చైర్మన్ లాయర్ రాజేందర్, కట్ట గోపాల్ రెడ్డి, అంబేద్కర్ వాదులు శ్రీశైలం, ఆనంద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాసులు, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కుంద మల్లికార్జున్, ఎన్ఎస్‌యుఐ నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షులు సంతోష్ నాయక్ కాంగ్రెస్ పార్టీ అన్ని మండలాల అధ్యక్షులు, మహిళా కార్యకర్త సుశీల, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువజన విభాగ నాయకులు, ప్రజాప్రతిథులు పాల్గొన్నారు.

# జూపల్లివి ఉత్తర ప్రగల్బాలు

**వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:** ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా మంత్రి జూపల్లివి ఉత్తరప్రగల్బాని రాష్ట్ర వ్యవసాయ శాఖ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విమర్శించారు. సోమవారం తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 90 శాతం పాలమూరు, రంగారెడ్డి పనులను పూర్తిచేస్తే 10 శాతం పూర్తి చేయలేని అసమర్ధ ప్రభుత్వం రేవంత్ రెడ్డిదని దుయ్యబట్టారు. పార్టీలు మారినంత మాత్రాన అభివృద్ధి నిజం కాకుండా పోతుందా అని అన్నారు. యాసంగికి నీళ్లు లేవు అనడం ప్రభుత్వ అసమర్ధత అని ఆక్షేపించారు.

ఉమ్మడి పాలమూరు జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేసి లక్షల ఎకరాలకు సాగునీరు ఇచ్చిన ఘనత కేసిఆర్ ది అని అన్నారు. యాసంగి సీజన్ లో ఉమ్మడి పాలమూరు ప్రాజెక్టు ద్వారా సాగునీరు ఎలా ఇవ్వాలన్నదే నీటిపారుదల శాఖ మంత్రి బాధ్యత తీసుకొని నీళ్లు ఎన్ని ఉన్నాయి.. ఎంత స్టోరేజ్ ఉందిఅని రైతులకు ముందే తెలపాలన్నారు.

ఈ ఏడాది రికార్డు స్థాయిలో వర్షాలు పడి 35 రోజులు ఎడతెరిపిలేని వరదలు రావడంతో దాదాపు 25 నుంచి 30 టీఎంసీల నీళ్లు సముద్రం పాలు అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. నీటిని ఎలా ఒడిసి పట్టుకోవాలో తెలియని ప్రభుత్వ పెద్దలకు ఇరిగేషన్ బోర్డు సమావేశం పెట్టకుండా అవగాహన రాహిత్యంతో జూరాలలో నీళ్లు లేవు కాబట్టి యాసంగికి నీళ్లు ఇవ్వలేమని రామన్పాడు వరకు మాత్రమే నీళ్లు ఇస్తామని చెప్పడం విడ్డూరమన్నారు. జూరాల నుండి కొడంగల్ కు ఎత్తిపోతల పథకం వృధా అని విమర్శించారు. పక్క నియోజకవర్గంలో ఫోటోలు పెట్టుకునే సంబరం తప్ప జూపల్లికి ప్రజలకు మంచి చేసే ఆలోచన లేదని విమర్శించారు.

కార్యక్రమంలో నాయకులు లక్ష్మయ్య వాకిటి శ్రీధర్ కురుమూర్తి యాదవ్ కృష్ణా నాయక్ కరుణశ్రీ వనం రాములు విజయ్ కుమార్ పృథ్వీరాజ్ జగనాదం నాయుడు తిరుపతయ్య బాలరాజు నందిమల్ల అశోక్ మాణిక్యం చంద్రశేఖర్ నాయక్ జాతులు నాయక్ రాజశేఖర్ దిలీప్ రెడ్డి మతిన్ చిట్యాల రాము సునీల్ వాల్మీకి రమేష్ మంద రాము తదితరులు పాల్గొన్నారు.



## గ్రాండ్ క్రిస్మస్ సెలబ్రేషన్స్ వేడుకల్లో పాల్గొన్న ఎంపీ బలరాం నాయక్, మంత్రి సీతక్క

(మొదటిపేజీ తరువాయి..)

పేర్కొన్నారు. అన్ని మతాలను కాంగ్రెస్ పార్టీ గౌరవిస్తుందన్నారు.రాష్ట్రంలో ఎంత ఆర్థిక సంక్షోభం ఉన్నా సంక్షేమ కార్యక్రమాలన్నీ అమలు చేసి తీరుతామన్నారు. ఈ సందర్భంగా క్రిస్టియన్ సోదర,సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. జీసస్ ఆశీర్వాదం ప్రతి ఒక్కరిపై ఉండాలని, రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకున్నారు. అనంతరం కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర్ ఐఏఎస్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ భానోత్ రవి కుమార్, అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్లాస్టర్లు, క్రైస్తవులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.






# వడ్డేకొత్తపెల్లి జడ్‌పిహెచ్‌ఎస్ విద్యార్థులు స్టడీ మెటీరియల్ పంపిణీ చేసిన లయన్స్ క్లబ్ అఫ్ తొర్రూర్ టీచర్స్

**పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు డిసెంబర్ 23**

సోమవారం లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు టీచర్స్ ఆధ్వర్యంలో టీచర్స్ క్లబ్ సిగ్నేచర్ ప్రాజెక్ట్ అయిన ఆల్ ఇన్ వన్ పంపిణీ కార్యక్రమం లో భాగంగా వడ్డే కొత్తపల్లి జడ్పిహెచ్‌ఎస్ పాఠశాల లో క్లబ్ అధ్యక్షులు చింతల సురేష్ అధ్యక్షతన అదే పాఠశాల లో గణిత ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న వెలిదే సురేష్ కుమార్ సంధ్యారాణి ఆర్థిక సహకారంతో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ఎగ్జామ్ మెటీరియల్ స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన లయన్స్ క్లబ్ ఎఫ్.డబ్ల్యు సి డాక్టర్ వేలూరి శారద మాట్లాడుతూ అవసరార్థులకు %ఉ% అన్నా ర్తులకు సేవ చేయడం అభినందనీయమని, విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థితిలో ఉండాలని అన్నారు. విద్యా ర్థులకు పదో తరగతి పరీక్షలు ఎలా ఎదుర్కోవాలనే అంశంపై సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్ర మంలో క్లబ్ అధ్యక్షులు చింతల సురేష్ మాట్లా డుతూ.. . విద్యార్థులకు మెటీరియల్ అందించిన వెలిదే సురేష్ కుమార్ సంధ్యారాణి దంపతులకు ధన్యవాదాలు తెలియజేస్తూ,టీచర్స్ క్లబ్ సేవే మార్గం సేవే లక్ష్యంతో పని చేస్తుందని, ప్రభుత్వ పాఠశాలల్లో పదోతరగతిలో ఉత్తమ ఫలితాల సాధన కోసం టీచర్స్ క్లబ్ విద్యా ర్థులకు ఆల్ ఇన్ వన్ అందజేస్తుందని, విద్యార్థులు ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్ ను ఉపయోగించుకుని మంచి ఫలితాలు సాధించాలన్నారు. ఈ కార్యక్ర మంలో భాగంగా దాత వెలిదే సురేష్ కుమార్ మాట్లా డుతూ పదో తరగతి విద్యార్థులకు ఉత్తమ ఫలితాల సాధన కోసం విలువైన సలహాలు సూచనలు అందించి, విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులకు పాఠశాలకు గురువులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానో పాధ్యాయులు శేషవల్లి టీచర్స్ క్లబ్ వారు మా పాఠ శాలకి మెటీరియల్ అందించడం పట్ల ధన్యవాదాలు తెలియజేశారు, మాట్లాడుతూఈ కార్యక్రమంలో అధ్యక్షులు చింతల సురేష్, క్లబ్ ప్రధాన కార్యదర్శి వెలిదే సురేష్ కుమార్, క్లబ్ పూర్వ అధ్యక్షులు రాయపల్లి యాకయ్య, క్లబ్ అడ్మినిస్ట్రేటర్ ఇల్లందుల శ్రీనివాస్, మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పథకాలను యువత సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలి : జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

**మహబూబాద్ నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు డిసెంబర్ 23**

ప్రభుత్వ పథకాలను యువత సద్వినియోగం చేసు కొని ఉపాధి పొందాలన్నారు. జిల్లా కలెక్టర్ సోమవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో (డిఐపిసి) జిల్లా స్థాయి ఇండస్ట్రియల్ ప్రమోషన్ కమిటీ సమావేశం జరి గింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ టీ - ప్రైడ్ స్కీమ్ ద్వారా జిల్లాలోనీ షెడ్యూల్ ట్రైబ్ (ఎస్టీ) (31) మందికి రూపాయలు 95,61,860/- లక్షలు. ,షెడ్యూల్ క్యాస్ట్ (ఎస్సి) 05, మందికి రూపాయలు -15, 89,506/- లక్షలు, మొత్తం 1,11,51,366/- రూపా యల నిధుల కేటాయింపు కోసం కమిటీ, ప్రభుత్వ నిబం ధనల ప్రకారం (36) మంది ఎస్సి,ఎస్టీ, లబ్ధిదారులకు సబ్సిడీ



ఋణాల ప్రతిపాదనలు పంపామన్నారు .కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు పి.ఎం విశ్వకర్మ, టీ ప్రైడ్, తదితర సౌకర్యాల ద్వారా జిల్లాలోనియువతీ,యువకులు వ్యాపార రంగాల్లో ప్రవేశించి ఉపాధి అవకాశాలను పొందాలని సూచించారు.పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో వాటర్ ప్లాంట్, పౌల్ట్రీ ఫామ్, రైస్ మిల్లు, జేసిబి, లారీలు, చిల్లి వ్యాపారం తదితర వాణిజ్య వ్యాపారాలు ఉన్నాయని, ప్రజలు వాటిని ఉపయోగించుకోవాలన్నారు. యువతి, యువకులు, ప్రజలకు ప్రభుత్వం నుండి వచ్చే పథకాలపై పూర్తి అవగాహన కల్పించాలని సంబధిత అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జిఎం ఏ.సత్యనారాయణ, ట్రైబల్ వెల్ఫేర్ డిడి సైదా నాయక్, ఎస్సి,ఈడి శ్రీనివాస్, ఎ.టి.ఓ సత్యనారాయణ, ఆర్.టి.ఓ సాయి చరణ్, లీడ్ బ్యాంకు మేనేజర్ మూర్తి, అధికారులు, సంబధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.





# బచ్చు రాముకు ఘన సన్మానం

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్**

వనపర్తి పట్టణ బిజెపి అధ్యక్షుడు బచ్చు రాము ను పలువురు ప్రముఖులు ఘన సన్మానం చేశారు. బచ్చు రాముకు ఇటీవల గౌరవ డాక్టరేట్ పట్టా రావడంతో సోమవారం బిజెపి నాయకులతో పాటు ఆర్యవైశ్య సంఘం నాయకులు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. రాజకీయపరంగా బిజెపిలో పట్టణ అధ్యక్షులుగా పని చేస్తూ ఆర్యవైశ్య సంఘంలో మంచి గుర్తింపు పొందిన బచ్చు రామును ప్రతి ఒక్కరూ అభినందించి మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీశైలం జిల్లా ఉపాధ్యక్షులు సీతారాములు నాయ కులు లోక్నాథ్ రెడ్డి పురుషోత్తం రెడ్డి చిత్తారి ప్రభా కర్ కుమారస్వామి కృష్ణ గౌడ్ ఆర్యవైశ్య సంఘం నాయ కులు సుమన్ దేవరాజు బచ్చు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# బోయిన్ పల్లి అంబేద్కర్ కూరగాయల మార్కెట్ దగ్గర పనిచేయని ట్రాఫిక్ సిగ్నల్





- ■ వివిధ రాష్ట్రాల నుండి మార్కెట్ కు వచ్చే వాహనదారులకు సిగ్నల్ పనిచేయక అవస్థలు.
- ■ జిహెచ్ఎంసి అధికారులు, ట్రాఫిక్ సిబ్బంది ప్రత్యేక చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి.
- ■ ఆరు నెలలుగా పనిచేయని ట్రాఫిక్ సిగ్నల్స్.

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ డిసెంబర్ 23:**

బోయిన్ పల్లి అంబేద్కర్ కూరగాయల మార్కెట్ యార్డు దగ్గర ట్రాఫిక్ సిగ్నల్ పని చేయకపోవడం వలన, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వాహనదారులు, వ్యాపారస్తులు, ఉద్యోగులు వాపోతున్నారు.

వాహనదారులు మాట్లాడుతూ... భారతదేశంలోనే అతిపెద్ద కూరగాయల మార్కెట్ అయినా, బోయిన్ పల్లి అంబేద్కర్ కూరగాయల మార్కెట్ యార్డు దగ్గర ట్రాఫిక్ సిగ్నల్ పనిచేయ కపో వడం వలన, వివిధ రాష్ట్రాల నుండి మార్కెట్ కు వచ్చే వెళ్లే వాహనాలకు, ఉదయం స్కూల్స్, కాలేజీలకు వెళ్లే విద్యార్థులకు, ఉద్యోగస్తులకు, వ్యాపారస్తులకు వివిధ పనులపై బయటకు వెళ్లే వారికి ట్రాఫిక్ సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ట్రాఫిక్ ఉన్నతా ధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని, కూరగాయల మార్కెట్ యార్డుకు వచ్చి వెళ్లే వాహనాలకు సిగ్నల్ టైం ఎక్కువగా పెంచి, మిగతా దారులకు సిగ్నల్ టైం తక్కువ చేస్తే ట్రాఫిక్ సమస్య ఉండదని వాహన దారులు అధికారులను, ట్రాఫిక్ పోలీసులను కోరారు. వాహనదారులకు ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగక ముందే, బోయిన్ పల్లి అంబేద్కర్ మార్కెట్ యార్డ్ ముందు ట్రాఫిక్ సిగ్నల్ ను ఏర్పాటు చేయాలని, అదేవి ధంగా అంబేద్కర్ మార్కెట్ యార్డ్ సమీపంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్, పల్లవి మోడల్ స్కూల్ బస్సులకు, పార్కింగ్ సౌకర్యం లేక, వారి వలన కూడా ట్రాఫిక్ అంతరాయం కలుగుతుందని, ట్రాఫిక్ సిబ్బంది ప్రత్యేక దృష్టి పెట్టి, ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా చూడాలని కోరారు.




# హత్య కేసులో ఐదు మందిని అరెస్టు చేసిన బోయిన్ పల్లి పోలీసులు

- ◆ తలక్ ఇవ్వనందుకు సమీర్‌ను హత్య చేసిన అమ్మాయి బంధువులు.

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ డిసెంబర్ 23:**

బోయిన్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల జరిగిన హత్య కేసును పోలీసులు చేధించారు. హత్యకు సంబంధించి 5 మంది నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు, నార్త్ జోన్ డిసిపి సాధన రష్మీ పెరుమాళ్ తెలిపారు. ప్రేమించి పెళ్లి చేసుకున్నారన్న కోపం తో పాటు తన కూతురికి విడాకులు ( తలక్ ) ఇవ్వనందుకు సమీర్ పై పగ పెంచుకున్న ఫిర్దోస్ సదాఫ్ తల్లిదండ్రులు అతని చంపేందుకు పథకం ప్రకారం రెక్కి నిర్వహించి సమీర్ ను హతమార్చినట్లు, డిసిపి వెల్లడించారు. సమీర్, ఫిర్దోస్ సదాఫ్ కు ఏడాది క్రితం బెంగుళూర్ లో పెళ్లి జరిగిందని, పెళ్లయిన కొన్ని రోజుల తర్వాత ఇరు కుటుంబాల మధ్య గొడవలు తలెత్తినట్లు తెలిపారు. పెద్దల సమక్షంలో ఘనంగా పెళ్లి జరిపిస్తామని అమ్మాయిని తీసుకువెళ్లిన ఆమె కుటుంబ సభ్యులు తమ కూతురుని బెదిరించి సమీర్ కు విడాకులు పంపినట్లు పేర్కొన్నారు. సమీర్ విడాకులు



ఇచ్చేందుకు నిరాకరించడంతో పాటు అమ్మాయితో రహస్యంగా మాట్లాడుతుండడం జీర్ణించుకోలేక హత్య కు పథకం రచించినట్లు తెలిపారు. ఇద్దరు రౌడీషీటర్లతో కలిసి కుటుంబ సభ్యులు రెండు ద్విచక్ర వాహనాలపై ఓల్డ్ బోయిన్ పల్లి అలీ కాంప్లెక్స్ వద్ద సమీర్ ఇంటికి వచ్చి కత్తులతో విచక్షణారహితంగా హతమార్చినట్లు వెల్లడించారు. ఈ కేసులో మొత్తం 6 మంది నిందితులు కాగా, ఒకరు పరా రీలో ఉన్నట్లు డిసిపి తెలిపారు. ఈ కార్యక్రమంలో నార్త్ జోన్ అడిషనల్ డీసీపీ పీ. అశోక్, ఏసిపి గోపాలకృష్ణమూర్తి, బోయిన్ పల్లి ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ రెడ్డి, క్రైమ్ ఇన్స్పెక్టర్ సర్దార్ నాయక్, ఎస్సైలు గిరిధర్, నాగేంద్రబాబు, క్రైమ్ సిబ్బంది జనార్ధన్, మనోహర్, విజయ్, రాజేష్, బోయిన్ పల్లి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కాలభైరవుని అవతరణ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు

**ఫోకస్ న్యూస్ ప్రతినిధి సదాశివపేట్ డిసెంబర్ :23**

సదాశివపేట మండలం ఆరూరు గ్రామంలో నెల కొన్నటువంటి శ్రీ వెంకటేశ్వర ఆలయ ప్రాం గణంలో ఈ రోజు మార్గశిర అష్టమి కాలభైరవుడు అవతరించినటు వంటి పవిత్రమైన రోజును పురస్కరించుకొని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు తన మిత్ర బృందంతో కలిసి కాలభైరవునికి ప్రత్యేక పూజ కార్యక్రమాన్ని నిర్వహించి, కూష్మాండ దీపారాధన చేయడం జరిగింది. ఇట్టి సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ భగవత్ కార్యక్ర మముల వలన సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలం దరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టై శ్వర్యాలతో ఉండాలని కాలభైరవుడిని ప్రార్థించడం జరిగిందన్నారు. ఇట్టి కార్యక్రమంలో అయ్యప్ప స్వా ములు శివ కుమార్ గురుస్వామి, రవి కుమార్ గౌడ్, వీరన్న, పెంటయ్య, వీరా గౌడ్ స్వాములు, తాలెల్మ రాము, నర్సింలు గోల్డ్ స్మిత్, అనిల్ రాగం, సోమశంకర్, పిఎంఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హయాంలోనే సినీ పరిశ్రమ అభివృద్ధి

- అందరూ బాగుండాలన్నదే మా విధానం
- థియేటర్ ఘటనలో వివరాలు వెల్లడించిన సిఎం
- ఎవరో రాసిన స్క్రిప్టు చదివిన అల్లు అర్జున్
- సినీ పరిశ్రమపై కాంగ్రెస్‌కు వ్యతిరేకత ఉండదు
- ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్,నేటి ఫోకస్‌న్యూస్

సినీ పరిశ్రమ అభివృద్ధి కాంగ్రెస్ హయాంలోనే జరిగిందని ఆ పార్టీ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. అందరూ బాగుండాలనే కాంగ్రెస్ కోరుకుంటుందన్నారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వాస్తవాలలను ప్రజలకు వివరించే ప్రయత్నం చేశారని చెప్పారు. ఈ మేరకు గాంధీ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడారు. 'సినీ పరిశ్రమపై అవగాహన లేని వ్యక్తికి ఛైర్మన్ పదవి ఇస్తే సమస్యలు పరిష్కారం కావేమోనని ఆలోచించి.. పరిశ్రమకు చెందిన ఒక కీలకమైన వ్యక్తికి ఇచ్చాం. దిల్ రాజు అనే వ్యక్తి ఇవాళ ఒక బ్రాండ్ మార్క్ లాంటివారు. ఇండస్ట్రీలో పనిచేసే కార్మికులు ఎంతో మంది ఉన్నారు. అంజయ్య ప్రభుత్వ హయాంలో సినీ ఇండస్ట్రీని హైదరాబాద్ తీసుకొచ్చే క్రమంలో ఫిల్మ్ నగర్‌లో స్థలాన్ని ప్రభుత్వం కేటాయించింది. పద్మాలయ, రామానాయుడు స్టూడియోస్‌కు కూడా ప్రభుత్వం తరఫున స్థలాన్ని కేటాయించాం. ప్రొడ్యూసర్ నుంచి మొదలు పెడితే కింది స్థాయి కార్మికుడి వరకు బాగుండాలని కోరుకునే పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. నటుడు అల్లు అర్జున్‌పై కేసు ఎందుకు పెట్టాల్సి వచ్చిందనే విషయాన్ని పోలీసులు స్పష్టంగా చెప్పారు. ఇది కేవలం బాధ్యత లేకుండా వ్యవహరించడం వల్లే జరిగిందని క్లారిటీగా విజువల్స్‌తో పోలీసులు వివరించారు. జైలు నుంచి బయటికొచ్చాక అల్లు అర్జున్ చట్టానికి కట్టుబడి ఉంటానని



బాధ్యతాయుతమైన పౌరుడిగా మాట్లాడారు. ఈ ఘటనలో ఎవరినీ బాధ్యులను చేయడం లేదని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడుతూ.. ఎంఐఎం పార్టీ సభ్యులు అడిగిన ప్రశ్నలకు వివరణ ఇచ్చారు. వాస్తవాలను ప్రజలకు చెప్పే ప్రయత్నం చేశారు. థియేటర్ యాజమాన్యం అనుమతి కోసం దరఖాస్తు చేయడం వాస్తవం.. కానీ అనుమతి ఇచ్చారని చెప్పడం అవాస్తవం అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడిన రోజే.. అల్లు అర్జున్ మీడియాతో మాట్లాడారు. ఒక కుటుంబంలో మహిళ చనిపోయింది.. మరో బాలుడు చికిత్స తీసుకుంటున్నాడు. ఇలాంటి ఘటనలు జరిగితే భవిష్యత్తులో బెనిఫిట్ షోలు ఇతరత్రా రాయితీలకు సంబంధించిన అనుమతులు ఇవ్వబోమని సీఎం తేల్చి చెప్పారు. సామాన్యులకు ఇబ్బంది కలిగే పరిస్థితి వచ్చినప్పుడు ఇలాంటి కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందని సీఎం చెప్పారని ఎంపి అన్నారు. అల్లు అర్జున్ కూడా మీడియాతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి సినీపరిశ్రమను ఉద్దేశించి మాట్లాడిన విషయాలపై వివరణ ఇస్తూ సినీ పరిశ్రమకు వివరణ ఇవ్వాల్సింది. అలా కాకుండా.. తొక్కిసలాటలో ఒక మహిళ చనిపోయింది.. బాలుడు చికిత్స తీసుకుంటున్నాడు.. అనే విషయాలు మరుసటి రోజు వరకు తెలియదని మీడియా ముందు చెప్పారు. తనపై ఆరోపణలు చేస్తున్నారు అని అన్నారు. ఏమాత్రం అవగాహన లేకుండా ఎవరో స్క్రిప్ట్ ఇస్తే చదివారని మండిపడ్డారు. అయితే, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చూసుకుంటామని అల్లు అర్జున్ చెప్పి ఉంటే రీల్ స్టార్ నుంచి రియల్ స్టార్ అయ్యే వారని చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. హీరో అల్లు అర్జున్‌తోపాటు టాలీవుడ్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కోపం లేదన్నారు. అయినా అల్లు అర్జున్, సినిమా ఇండస్ట్రీతో తమకు వైరం ఏముంటుందని ఆయన ప్రశ్నించారు. బాధ్యత లేకుండా వ్యవహరించడం వల్లే ఇలా జరిగిందని ఆయన అభిప్రాయపడ్డారు. సినిమా హాల్‌కు హీరో, హీరోయిన్ రావడానికి పోలీసులు పర్మిషన్ ఇవ్వలేదన్నారు. సామాన్యులకు ఇబ్బంది ఎదురవుతోందనే స్పెషల్ షోలు ఇవ్వకూడదని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ఆయన తెలిపారు. హ్యూమిలేట్ చేస్తున్నారంటూ అల్లు అర్జున్ చెప్పడం తప్పు అని పేర్కొన్నారు. అల్లు అర్జున్ నివాసంపై ఎవరో దాడి చేశారని.. కానీ ఆ పని కాంగ్రెస్ పార్టీ నేతలు చేశారనే ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. దాడి చేసిన వ్యక్తులు బీఆర్ఎస్ కండువాతో కేటీఆర్ తో ఫోటోలు దిగారని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. ప్రధానమంత్రి రిలీఫ్ ఫండ్ నుంచి ఒక్క రూపాయి అయినా చనిపోయిన కుటుంబానికి ఇప్పించారా? అంటూ తెలుగు రాష్ట్రాలకు చెందిన బీజేపీ ఎంపీలు బండి సంజయ్, పురందేశ్వరిలను ఈ సందర్భంగా ఆయన సూటిగా ప్రశ్నించారు. తొక్కిసలాట ఘటనలో మహిళా చనిపోతే నాయకురాలైన పురంధేశ్వరి కనీసం బాధితురాలి కోసం స్పందించ లేదన్నారు. తాము ఎవరిపై కక్ష సాధింపు చర్యలకు దిగమని ఎంపీ స్పష్టం చేశారు. అయితే ఇమేజ్ పెంచుకోవడానికే కొందరు అల్లు అర్జున్ అంశంపై మాట్లాడుతున్నారంటూ ఆయన కుండబద్దలు కొట్టారు. బీజేపీ హయాంలో అనేక చోట్ల తొక్కిసలాటలు జరిగాయని ఈ సందర్భంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గుర్తు చేశారు.



## బచ్చు రాముకు ఘన సన్మానం

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్

వనపర్తి పట్టణ బిజెపి అధ్యక్షుడు బచ్చు రాము ను పలువురు ప్రముఖులు ఘన సన్మానం చేశారు. బచ్చు రాముకు ఇటీవల గౌరవ డాక్టరేట్ పట్టా రావ డంతో సోమవారం బిజెపి నాయకులతో పాటు ఆర్యవైశ్య సంఘం నాయకులు పుష్పగుచ్చం అంద జేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. రాజకీ యపరంగా బిజెపిలో పట్టణ అధ్యక్షులుగా పని చేస్తూ ఆర్యవైశ్య సంఘంలో మంచి గుర్తింపు పొందిన బచ్చు రామును ప్రతి ఒక్కరూ అభినందించి మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీశైలం జిల్లా ఉపాధ్యక్షులు సీతారాములు నాయ కులు లోక్నాథ్ రెడ్డి పురుషోత్తం రెడ్డి చిత్తారి ప్రభా కర్ కుమారస్వామి కృష్ణ గౌడ్ ఆర్యవైశ్య సంఘం నాయకులు సుమన్ దేవరాజు బచ్చు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## పట్నం నరేందర్ రెడ్డికి ఊరట

- బొంరాస్ పేట కేసులో ముందస్తు బెయిల్
- షరతులతో బెయిల్ ఇచ్చిన హైకోర్టు

హైదరాబాద్,డిసెంబర్23 నేటి ఫోకస్ న్యూస్

వికారాబాద్ జిల్లా కొడంగల్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత పట్నం నరేందర్ రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. బొంరాస్‌పేట పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఓ కేసులో ఆయనకు హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. సోమవారం విచారణ చేపట్టిన ధర్మాసనం ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. విచారణకు సహకరించాలని, రూ.25 వేల సొంత పూచికత్తు సమర్పించాలని ఆదేశాలు జారీ చేసింది. ప్రతి సోమవారం పోలీస్ స్టేషన్‌లో హాజరుకావాలని మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని హైకోర్టు ఆదేశించింది. లగచర్ల దాడి ఘటనలో అరెస్టయిన నరేందర్ రెడ్డి ఇప్పటికే బెయిల్‌పై బయటికి వచ్చారు. లగచర్ల దాడి ఘటన కంటే ముందే ఆయనపై బొంరాస్ పేట పోలీసులు మరో కేసు నమోదు చేశారు. కాగా, ఈ కేసులో తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ నరేందర్ రెడ్డి మరోసారి హైకోర్టును ఆశ్రయించారు. కాగా, నవంబర్ 11న కొడంగల్ నియోజకవర్గం లగచర్లలో అల్లర్లు జరిగిన సంగతి తెలిసిందే. ఫార్మా కంపెనీ ఏర్పాటు కోసం భూములు సేకరించేందుకు వెళ్లిన కలెక్టర్ ప్రతీక్ జైన్, అధికారులపై దాడి చేశారంటూ 24 మంది రైతులను పోలీసులు అరెస్టు చేశారు. అల్లర్లకు కుట్ర చేశారంటూ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్, సురేశ్ అనే మరో వ్యక్తిని సైతం అరెస్టు చేశారు. రైతులు, ఎమ్మెల్యేను చర్లపల్లి, సంగారెడ్డి జైళ్లకు తరలించారు. దీనిపై తెలంగాణ హైకోర్టును మాజీ ఎమ్మెల్యే ఆశ్రయించారు. విచారణ జరిపిన న్యాయ స్థానం 24 మంది రైతులతోపాటు పట్నం నరేందర్ రెడ్డికి బెయిల్ మంజూరు చేసింది. డిసెంబర్ 19న ఆయన బెయిల్‌పై బయటకు వచ్చారు. కాగా, తాజాగామరో హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది.

## క్రిస్మస్‌ను అధికారికంగా నిర్వహించిన ఒకేఒక సీఎం కేసీఆర్

- ప్రతీ క్రిస్మస్ వేడకల్లో గిఫ్టులు
- బీఆర్ఎస్ పాలనలో అన్ని మతాలకు ప్రాధాన్యం : హరీశ్‌రావు

మెదక్,డిసెంబర్ 22 నేటి ఫోకస్ న్యూస్

క్రిస్మస్‌ను అధికారికంగా నిర్వహించిన ఒకే ఒక్క ముఖ్యమంత్రి కేసీఆర్ అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ప్రతి క్రిస్మస్‌కు పేద క్రిస్టియన్లకు గిఫ్ట్ ఇచ్చారని చెప్పారు. గత తొమ్మిదన్నరేండ్ల బీఆర్ఎస్ పాలనలో క్రిస్టియన్ సోదరులు, సోదరీమణులకు కేసీఆర్ ఏం చేశారు? ఎంత బాగా చూసుకున్నారో అందరికీ తెలుసన్నారు. మెదక్ చర్చి వందేండ్ల వేడుకల్లో హరీశ్ రావు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం మాట్లాడుతూ.. మెదక్ చర్చి వందేండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న ఇంత గొప్ప కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ప్రతీ ఒక్కరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. వందేండ్లుగా ఆసియాలోనే రెండో అతిపెద్ద క్రైస్తవ పుణ్యక్షేత్రంగా మెదక్ చర్చి వర్ధిల్లుతున్నదని చెప్పారు.కల్లోల జగతికి శాంతి సందేశం అందించిన కరుణామయుడి గొప్ప ప్రార్థనా మందిరంగా ప్రఖ్యాతి గాంచిందన్నారు. చర్చి నిర్మాణాన్ని ఇంగ్లాండ్‌కు చెందిన రెవరెండ్ చార్లెస్ వాకర్ ఫాస్నెట్ 1914లో ప్రారంభించారని, 1924 డిసెంబర్ 25న పూర్తయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి మనువడు పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. 1914లో మెదక్ ప్రాంతంలో తీవ్ర కరువు ఉండేది. ప్రజలు ఆకలితో అలమటించేవారు. చార్లెస్ వాకర్ ఫాస్నెట్ కరువుతో అల్లాడుతన్న ప్రజలను చూసి చలించారు. ఉచితంగా కాకుండా ప్రజలకు పని చూపి, వారి ఆకలి తీర్చాలని సంకల్పించారు. అలా వారిచేత ఏసుక్రీస్తు మందిరం నిర్మిస్తూ, వారి ఆకలిని తీర్చారు. చారిత్రాకమైన ఈ చర్చి మెదక్ జిల్లాలో ఉండటం మనకే కాదు, యావత్ తెలంగాణ రాష్ట్రానికి ఎంతో గర్వకారణం. కేసీఆర్ ప్రభుత్వం పోయి, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడాది పూర్తయింది. గత తొమ్మిదన్నరేండ్ల బీఆర్ఎస్ పాలనలో క్రిస్టియన్ సోదరులు, సోదరీమణులకు కేసీఆర్ గారు ఏం చేశారు? ఎంత బాగా చూసుకున్నారో అందరికీ తెలుసు. క్రిస్మస్ పండుగను రాష్ట్ర పండుగగా అధికారికంగా ప్రకటించి, ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్‌ను అధికారికంగా జరిపిన ఒకే ఒక్క ముఖ్యమంత్రి కేసీఆర్. క్రిస్మస్ డే మరుసటి రోజు జరుపుకునే బాక్సింగ్ డేను సెలవుగా ప్రకటించారు. అంటే డిసెంబర్ 25తో పాటు 26న కూడా ఘనంగా పండుగ జరుపుకునేలా రెండు రోజులు సెలవు ఇచ్చారు. ప్రతి క్రిస్మస్ పండుగ నాడు పేద క్రిస్టియన్లకు గిఫ్ట్ ఇచ్చారు. కేసీఆర్.. ఒక్క మతమని కాదు, హిందూ, ముస్లిం, క్రిస్టియన్, సిక్కు ఇలా అన్ని మతాలను సమానంగా గౌరవించి, వారు సంతోషంగా జీవించేలా చూశారు. అన్ని వర్గాలు బాగున్నాయి కాబట్టే హైదరాబాద్, తెలంగాణ భిన్నత్వంలో ఏకత్వం అనడానికి నిదర్శనంగా నిలుస్తున్నది. ఇది ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నాను. శాంతి, కరుణ, క్షమాగుణం నేర్పే క్రీస్తు బోధనలు సర్వమానవాళి ఆచరణీయం. ప్రజలందరికి సుఖ శాంతుల కలగాలని ఆ యేసును ప్రార్థిస్తున్నాను.



## నమ్మక ద్రోహానికి పాల్పడుతున్న రేవంత్ ప్రభుత్వం

### నమ్మించి నట్టేట ముంచుతుంది : ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్ ప్రతినిధి డిసెంబర్ 23 నేటి ఫోకస్ న్యూస్

ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల్లో రుణాలు తీసుకున్న రైతుల భూములను వేలం వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నించడాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఖండించారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో, అంకోల్ తండా ప్రజలను ఆదు కుంటానని నమ్మించి.. ఇప్పుడు రైతులను అప్పు చెల్లించాలంటూ వేధించడం, రైతులకు రేవంత్ రెడ్డి సర్కారు చేస్తున్న నమ్మక ద్రోహానికి నిదర్శనమన్నారు. ఎన్నికల ముందు ఓ మాట, ఎన్నికలలో గెలిచాక మరో మాట.. ఇదీ రేవంత్ రెడ్డి గారి రెండు నాల్కల ధోరణి అంటూ ఎక్స్ వేదికగా మండిపడ్డారు. 'ఎన్నికల ముందు ఓ మాట.. ఎన్నికలలో గెలిచాక మరో మాట.. ఇదీ రేవంత్ రెడ్డి గారి రెండు నాల్కల ధోరణి కామారెడ్డి జిల్లా నస్రు ల్లాబాద్ మండలంలోని మైలారం, దుర్కి, నస్రుల్లాబాద్, మిర్జా పూర్, నాచుపల్లిలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల్లో రుణాలు తీసుకున్న రైతుల భూములను వేలం వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుండటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను. రుణాలు మాఫీ చేసి అన్నదాతకు అండగా ఉండాల్సిన ప్రభుత్వం, డబ్బులు కట్టాలంటూ అంకోల్ తండాలో రైతులపై ఒత్తిడి తీసుకురావడం, బలవంతంగా భూముల వేలానికి ప్రయత్నించడం నియంతృత్వ పాలనను తలపిస్తోంది. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో, అంకోల్ తండా ప్రజలను ఆదుకుంటానని నమ్మించి.. ఇప్పుడు రైతులను అప్పు చెల్లించాలంటూ వేధించడం , రైతులకు రేవంత్ రెడ్డి సర్కారు చేస్తున్న నమ్మక ద్రోహానికి నిదర్శనం.' అంటూ ట్వీట్ చేశారు.

# 231 ఎకరాల్లో సౌరవిద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు

- మహిళలు నిర్వహించాల్సిన 150 ఎలక్ట్రిక్ బస్సులను కొనుగోలు చేయాలి
- ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

హైదరాబాద్ ప్రతినిధి డిసెంబర్ 23 నేటి ఫోకస్ న్యూస్

రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాల మహిళల ద్వారా మొదటి దశలో సుమారు 231 ఎకరాల్లో సౌరవిద్యుత్ ప్లాంట్‌ల ఏర్పాటుకు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులను ఆదేశించారు. సచివాలయంలో జరిగిన సమావేశంలో (మహిళా సాధికారత) కార్యక్రమం కింద పలు కార్యక్రమాలను సమీక్షిస్తూ, ఈ



ప్రయత్నాల ప్రాముఖ్యతను ఆమె నొక్కి చెప్పారు. ఈ సమీక్షా సమావేశానికి పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ సృజన, సెర్ప్ సిఇఒ దివ్య సహా అధికారులు హాజరయ్యారు. ఐదు జిల్లాల్లో 231 ఎకరాల్లో సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు వచ్చే ఆరు నెలల్లోగా చర్యలు తీసుకోవాలని ఈ సమావేశంలో శాంతికుమారి ఆదేశించారు. నిరుపయోగంగా ఉన్న ఎండోమెంట్ భూములను స్వయం సహాయక సంఘాల మహిళలు ఈ ప్లాంట్లు ఏర్పాటు చేసుకునేందుకు వీలుగా కౌలుకు ఇవ్వాలని ఆమె సూచించారు. మహిళా సంఘాల సభ్యులకు సాధికారత కల్పించి వారిని లక్షాధికారులుగా మార్చాలనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దార్శనికతతో ఈ కార్యక్రమం సాగుతుంది. ఈ సంఘాల నుండి మహిళలు నిర్వహించాల్సిన 150 ఎలక్ట్రిక్ బస్సులను కొనుగోలు చేయాలని వాటి నిర్వహణ బాధ్యతను (తెలంగాణ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్)కి అప్పగించాలని ఆమె ప్రతిపాదించారు

# సంధ్యా థియేటర్ ఘటన పోలీసుల వైఫల్యం..



- అల్లు అర్జున్‌పై ప్రభుత్వం కక్షసాధింపు
- మీడియాతో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్,డిసెంబర్23 నేటి ఫోకస్ న్యూస్

: అల్లు అర్జున్ ఎపిసోడ్‌పై కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి మరోసారి స్పందించారు. బీజేపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం కిషన్‌రెడ్డి మాట్లాడారు. ఈ ఘటనలో పోలీసుల వైఫల్యమే ఉందని అన్నారు. ప్రభుత్వం ఈ ఘటనను అనుకూలంగా మలుచుకొనే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. ఈ సంఘటన జరగకుండా చూసుకోవడంలో పోలీసులు పకడ్బందీగా ఎందుకు వ్యవహరించలేదని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. రాజకీయాలకు సినిమాలకు ఏం సంబంధమని నిలదీశారు. ఇది రేవంత్ ప్రభుత్వ కక్ష సాధింపు చర్యగానే చూడాలని అన్నారు. సంధ్యా థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మృతిచెందిన విషయం తెలిసిందే. అయితే ఈ ఘటనలో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌ను చిక్కడపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. తెలంగాణ హైకోర్టు మధ్యంతర బెయిల్ ఇవ్వడంతో చర్లపల్లి సెంట్రల్ జైలు నుంచి బన్నీని విడుదల చేశారు. ఆ తర్వాత తెలంగాణ అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ విషయంపై మాట్లాడారు. పదేళ్ల బీఆర్ఎస్, కాంగ్రెస్ ఏడాది పాలనలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో సాధించింది ఏం లేదని అన్నారు. రెండు పార్టీలు ప్రజలను నమ్మించి మోసం చేశాయని విమర్శలు చేశారు. ఈ ఏడాదిలో బీజేపీ చాలా సవాళ్లను ఎదుర్కొందని అన్నారు. వచ్చే ఏడాదిలో ప్రజల మనోభీష్టం మేరకు పనిచేస్తామని తెలిపారు. తమ ముందు ఇంకా అనేక సవాళ్లు ఉన్నాయన్నారు. బీజేపీ , కాంగ్రెస్ పార్టీలు ఒక్కటే అని ఎవరు అనరని.. బీజేపీ సిద్ధాంతమే కాంగ్రెస్ పార్టీను ఓడించడమని తెలిపారు. కాంగ్రెస్‌కు తాము ఎప్పుడు వ్యతిరేకమేనని చెప్పారు. ప్రాంతీయ పార్టీలు లేకుండా చేస్తున్నామంటూ బీజేపీపై ఎవరు మాట్లాడిన తెలివి తక్కువ తనమే అవుతుందని కిషన్‌రెడ్డి విమర్శించారు.



## పీవీ నరసింహారావు తెలంగాణలో పుట్టడం మనకు గర్వకారణం : కేటీఆర్

హైదరాబాద్,డిసెంబర్23 నేటి ఫోకస్ న్యూస్

ఆర్థికవేత్త, రాజనీతిజ్ఞుడు, బహుభాషా కోవిదుడు భారతరత్న, మాజీ ప్రధాని పీవీ నరసింహారావు వర్ధంతి సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘనంగా నివాళులర్పించారు. ఆర్థిక సంస్కరణలతో భారతదేశ ముఖచిత్రాన్ని మార్చిన మాజీ ప్రధాని పీవీ నరసింహా రావు తెలంగాణలో పుట్టడం మనందరికి గర్వకారణమని చెప్పారు. గడ్డు కాలంలో దేశానికి ప్రధానిగా సేవలందించిన పీవీ.. ఆర్థిక సంక్షోభం నుంచి దేశాన్ని కాపాడారని, తన పాలనతో ఆధునిక భారతానికి బాటలు వేశారని తెలిపారు. రాష్ట్ర ఏర్పాటు తర్వాత.. తెలం గాణ ముద్దుబిడ్డ పీవీ నరసింహా రావు గారిని బీఆర్ఎస్ ప్రభుత్వం సము చితంగా గౌరవించిందని వెల్లడించారు. పీవీ నరసింహా రావు శత జ యంతి ఉత్సవాలను కేసీఆర్ ప్రభుత్వం ఘనంగా నిర్వహించిందని గుర్తుచేశారు. నెక్లెస్ రోడ్‌కి పీవీ మార్గ్ అని పేరు పెట్టిందని, ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేసిందన్నారు. వెటర్నరీ యూనివర్సిటీకి పీవీ పేరు పెట్టిందని చెప్పారు. అంతే కాదు.. పీవీ నరసింహా రావుకి భారతరత్న ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం తరఫున కేంద్ర ప్రభుత్వానికి తీర్మానం పంపించిందని తెలిపారు. వారి కూతురిని ఎమ్మెల్సీగా గౌరవించిం దన్నారు. భారతరత్న పీవీ..తెలంగాణఠీవిఅని ఎక్స్ వేదిగా ట్వీట్ చేశారు.

# సందేశాత్మక చిత్రాలకు చోటేది

- జైభీమ్ లాంటి సినిమాలకు అవార్డులేవీ
- స్మగ్లర్ లాంటి పుష్ప సినిమాకలు అవార్డులా
- మంత్రి సీతక్క ఆవేదన

ములుగు,డిసెంబర్23 నేటి ఫోకస్ న్యూస్

అల్లు అర్జున్ హీరోగా నటించిన పుష్ప సినిమా వివాదంపై తెలంగాణ మంత్రి సీతక్క సోమవారం ములుగులో సంచలన వ్యాఖ్యలు చేశారు. జై బీమ్ లాంటి సందేశాత్మక సినిమాలకు అవార్డులు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి చిత్రాలకు ప్రోత్సాహకాలు సైతం లేవన్నారు. కానీ ఒక స్మగ్లర్.. పోలీస్ దుస్తులు విప్పి నిలబెట్టి.. పోలీస్‌స్టేషన్ కొన్న సినిమాలకు మాత్రం కేంద్ర ప్రభుత్వం అవార్డులు ఇవ్వడం దేనికి సంకేతమన్నారు. స్మగ్లర్ హీరో అంటే అదేం సినిమా? అని మంత్రి సీతక్క ప్రశ్నించారు. స్మగ్లర్ హీరో.. స్మగ్లింగ్ కట్టడి చేసే పోలీస్.. విలన్ ఎలా అవుతాడని మంత్రి సీతక్క సందేహం వ్యక్తం చేశారు. అయితే సందేశాత్మక సినిమాలు తీస్తే ప్రజలు స్వాగతిస్తారని ఆమె స్పష్టం చేశారు. రెండు హత్యలు చేసిన నేరస్థుడు మహారాష్ట్రలో పుష్ప 2 సినిమా చూస్తూ దొరికిపోయాడని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇలాంటి సినిమాలు నేర ప్రవృత్తిని పెంచేలా ఉన్నాయని మంత్రి సీతక్క ఆవేదన వ్యక్తం చేశారు. అయినా మానవతా దృక్పథం ఉన్న సినిమాలు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మతాలు, కులాలు ముఖ్యం కాదని.. మనిషికి ఉండవలసింది మానవత్వమని సీతక్క స్పష్టం



చేశారు. మానవత్వం ఉన్న సినిమాలకు ప్రోత్సాహం అందించాలని కేంద్ర ప్రభు త్వాని కి ఈ సందర్భంగా ఆమె సూచించారు. చంకలో బిడ్డ పెట్టుకుని ఒక పేద మహిళపై హక్కులు కోసం పోరాడిన జై బీమ్ సినిమాకు అవార్డు సైతం రాలేదన్నారు. అయితే సినిమాలను మాత్రం తాము గౌరవిస్తామని చెప్పారు.